

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం 2 మార్చి 2025


# ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## :జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

### - నిర్వహణపై జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: మార్చి 5వ తేదీ నుండి మార్చ్ 25 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. శనివారం జిల్లా అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ఆయా మండలాలలోని ఇంటర్ పరీక్ష కేంద్రాలు పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవోలు తమ పరిధిలోని సెంటర్లను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.

మిగతా 4లో

# దేశానికి శాస్త్ర ,సాంకేతిక విజ్ఞానం చాలా అవసరం జిల్లా కలెక్టర్

## - ఐఐటి హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన సైన్సు ఎగ్జిబిషన్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...దేశానికి శాస్త్ర ,సాంకేతిక విజ్ఞానం చాలా అవసరం. కంది శివారులోని ఐఐటి హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన సైన్సు ఎగ్జిబిషను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఐఐటీ హెచ్ లో ఏర్పాటుచేసిన సైన్సు ఎక్సబిషన్ ను ఐఐటీ డైరెక్టర్ వివిఎస్ మూర్తితో కలిసి కలెక్టర్ తిలకించారు.విద్యార్థులు చేసిన పర్యావరణ , శాస్త్ర సాంకేతిక, విజ్ఞాన వ్యవసాయ ఉత్పత్తుల, తరిగి పోయే , తరిగి పోనీ ఇంధన వనరుల గురించి చేసిన ప్రాజెక్టులు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు












మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకత, నూతన విజ్ఞానం పెంపొందించడానికి సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. విద్యార్థులు తయారుచేసిన రైతుల సాధారణ సమస్యలు, జంతువుల నుండి పంటలు ఎలా కాపాడుకోవాలి, రైలు ప్రమాదాల నివారణ, పర్యావరణం, కాలుష్యం, లాంటి ప్రాజెక్టుల వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.శాస్త్ర సంకేత మన దేశానికి భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరమని భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లో ఉన్నదని విద్యార్థులు ప్రశ్నలు అడగడం నేర్చుకొని సబ్జెక్టులో కాన్సెప్ట్ అర్థం చేసుకోవాలని తెలిపారు. బట్టి పద్ధతులకు స్వస్తి చెప్పి సబ్జెక్టుల యొక్క మూలల నుంచి బేసిక్స్ నేర్చుకోవాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వచ్చే వ్యర్థాల వల్ల ఉపయోగకరమైన ఉత్పత్తులను తయారు చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నీటి ఉపయోగాలు చెట్ల పెంపకం పట్ల విద్యార్థుల అవగాహన ఉంటేనే భవిష్యత్తులో దేశం మరింత ముందుకు వెళ్ళడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ కాంగ్రెస్‌లో రగడ

-ఏండ్లుగా జెండా మోసిన గుర్తింపు లేదని పలువురి ఆవేదన

-కొత్త వారికే అన్ని బాధ్యతలు అప్పగిస్తున్నారని ఆరోపణ

-అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా పట్టించుకోవట్లేదని సోషల్ మీడియాలో నిరసన

మిగతా 8లో

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

## : జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



మిగతా 8లో

## లచ్చపేట మోడల్ స్కూల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు






దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేటలోని తెలంగాణ మోడల్ స్కూల్లో శనివారం రోజున పదవ తరగతి విద్యార్థులకు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో పదవ తరగతికి చెందిన 80 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు పాఠశాల నిర్వహణకు సంబంధించిన అనేక బాధ్యతలను నిర్వర్తించారు. శనివారం రోజున మధ్యాహ్నం జరిగిన సమావేశంలో ప్రిన్సిపల్ గా సాయి చరణ్ విద్యాశాఖ మంత్రిగా చామంతి కలెక్టర్ గా అక్షయ, డి ఈ ఓ గా సాకృత్ ఎం ఈ ఓ గా కిరణ్మయి మాట్లాడుతూ తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ స్వపరిపాలన దినోత్సవం పాఠశాల జీవితంలో మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందని చెప్పారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను బహుమతులతో సత్కరించారు.

## స్టీల్ బ్యాంకును ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి

### దుబ్బాక పురపాలిక కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక పురపాలికలో నిర్వహిస్తున్న వివిధ శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా స్టీల్ బ్యాంకును పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక పుర కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి కోరారు. శనివారం దుబ్బాక పట్టణంలోని లాల్ బహదూర్ శాస్త్రి సర్కిల్ సమీపంలో గల పురపాలిక దుకాణాల సముదాయం పై అంతస్తులో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్టీల్ బ్యాంకును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పలు వేడుక మందిరాల్లో విరివిగా ఉపయోగిస్తున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను రానున్న రోజుల్లో పూర్తిగా తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం ద్వారా పర్యావరణ కాలుష్యం ఏర్పడడంతో పాటు తీవ్ర అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందన్నారు. పట్టణంలో నిర్వహిస్తున్న స్టీల్ బ్యాంకును వివిధ శుభకార్యాలకు ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ సహకారంతో మెప్మా ఆధ్వర్యంలోని మరిన్ని స్వయం సహాయక సంఘాలతో కలిసి పురపాలికలో స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. పురపాలికలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని ప్రజలు పూర్తిగా తగ్గించుకొని స్వచ్ఛ దుబ్బాక సాధనకు తోడ్పాటు అందించాలని కోరారు. ఆయన వెంట మెప్మా సిఓ రేణుక వర్క్ ఇన్స్పెక్టర్ బుస్స ప్రవీణ్ ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ దిలీప్ మెప్మా ఆర్పీలు తదితరులు ఉన్నారు.

## మాదిగ అమరవీరులకు నివాళులు

రాయపోల్, మేజర్ న్యూస్: మండల కేంద్రం రాయపోల్ లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రవి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను మనజాతి ఎప్పటికీ మర్చిపోదన్నారు. మీరు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా వర్గీకరణ సాధించామని, వర్గీకరణ సంపూర్ణంగా అమలయ్యేలా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ సారధ్యంలో మీ యాదిలో, ఆశయాల సాధనలో ముందుకు నడుస్తామన్నారు. అమరవీరులకు నివాళులు అర్పించిన వారిలో మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, మాజీ సర్పంచ్ రామొళ్ళ స్వామి, మండల ప్రచార కార్యదర్శి లక్ష్మన్ గ్రామ అధ్యక్షులు తుడుం స్వామి, నాయకులు నర్సింగారావు, స్వామి, కనకయ్య, నర్సింలు, లక్ష్మయ్య, నాగరాజు, అశోక్, నర్సింలు తదితరులు ఉన్నారు.



## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలో అంశం పల్లి పాఠశాలలోవిద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంసానిపల్లి లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి సత్యనారాయణ రావు మాట్లాడుతూ తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యార్థుల ద్వారా ఎదుర్కునే సమస్యలను స్వయంగా విద్యార్థులు తెలుసుకుంటారని బోధన అనుభవం అనేది విద్యార్థులకు ప్రాథమిక తరగతులలోని కలగాలని ఉపాధ్యాయ వృత్తి పట్ల అంకితభావం ఏర్పడాలని విద్యార్థిని విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి సభాకంపం లేకుండా భవిష్యత్తులో వారు ఉన్నత విద్యావంతులుగా రాణించాలని స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఏర్పాటు చేసినట్టుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రావు తెలిపినారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిగా కార్తీక్, మండల విద్యాధికారిగా నివాస్, పోషకుల ప్రతినిధిగా క్రాంతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా వైష్ణవి, ఉపాధ్యాయులుగా స్రవంతి, నందిని,కల్పన విక్రం, నవదీప్, దుర్గేష్,జగన్, శ్రీకాంత్, ఆనంద్,సికిందర్,విష్ణు,రామ్ చరణ్ తేజ్



పాఠశాల సహ ఉపాధ్యాయులు యాదగిరి మనోహర్రావు వైద్య శ్రీనివాస్ వసంతరాణి వినోద నర్సింలు షాకీర్ అలీ ఆనంద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు చిరస్మరణీయం



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిన్నరాజుగాని కిషన్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కార్యకర్తలు,కులపెద్దలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ధరించి ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులకు ఘననివాళులు అర్పించారు. ఈసందర్భంగా కిషన్ మాట్లాడుతూ,ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఊపిరి పోసి ఉద్యమమే ప్రాణంగాపెట్టి ముప్పై సంవత్సరాల దండోరా యాత్రలో అసువులు బాసరుఅని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బక్కని యాదగిరి,గ్రామ కమిటీ అధ్యక్షులు మల్కి నాగరాజు,మెక్కరి స్వామి,శ్రీకాంత్,టెకని రాజు, నరసింహులు,మల్కి నరసయ్య,గౌరారాం లక్ష్మయ్య,పూణే రాజు, ఆశనిరాజు,మైపాల్,ఆశని లింగం,బైండ్ల మహేష్,మెక్కరి నరసయ్య,చిన్నోల్లమల్లేశం,రాజయ్య,బక్కని స్వామి,గౌరారం కృష్ణ,ముస్త్యాల ఎల్లాం,కులసంఘ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్మకన్న శ్రీ వీర హనుమాన్ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని శ్రీ వీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టురాముల శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకం ,చందన అలంకరణ ,హారతి ,తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాధన అందజేశారు. గ్రామం తో పాటు పరిసర గ్రామాల భజన భక్తులు ఆలయంలో భజనలు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని అన్నదానం చేస్తే సకలం శుభం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రథోత్సవం



పెద్ద శంకరంపేట.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పుల్ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగి సాయి.. శుక్రవారం రాత్రి ఆలయ ఆవరణలో ఉమా సంగమేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించిన రథం ఉంచి అంగరంగ వైభవంగా రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు.. భక్తులు భజనలు కీర్తనలు పాడుతూ రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండాపూర్ లో బిజెపి ఎదగకుండా అడ్డుకుంటుంది ఎవరు?

బిజెపి పార్టీ కొండాపూర్ మండలంలో బలపడడానికి అన్ని అవకాశాలు ఉన్నా పార్టీ ఎదగకుండా సొంత పార్టీ ముఖ్య నేతలు అడ్డుకుంటున్నారని పార్టీ మండల పార్టీ పనితీరు కూడా సరిగా లేదని కొండాపూర్ మండలంలోని కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అభివృద్ధి నీ కొండాపూర్ మండలంలోని ఒక కీలక నేత సైతం పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా జరగకుండా అడ్డుపడుతున్నారని ప్రచారం సాగుతోంది. కొండాపూర్ మండలంలో పార్టీ నేతలు కార్యక్రమాలు చేయాలని కోరుతున్న పార్టీ అధినాయకత్వం పిలుపునిచ్చిన మండలానికి చెందిన ఒక ముఖ్య నేత పార్టీ కార్యక్రమాలు జరగకుండా పార్టీ ముందుకు వెళ్లకుండా అడ్డుపడుతున్నారని వీరిపై పార్టీ రాష్ట్ర పెద్దలకు సైతం ఫిర్యాదు చేయాలని యోచిస్తున్నట్లు కొంతమంది బిజెపి నేతలు గుసగుసలాడుకుంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం ఐకమండ్ భారీ ఎత్తున ప్రచారం చేయాలని కోరిన ఈ ముఖ్య నేతలు ఒకటి రెండు గ్రామాల్లో తిరిగి ఓటర్లను కలవకపోవడం చర్చనీయాంశంగా మారింది. కొన్ని గ్రామాల్లో యువకులు కొంతమంది ఇతర పార్టీల నేతలు స్థానిక సంస్థలు ఎన్నికలు దగ్గర పడుతున్నట్లు బిజెపిలో చేరేందుకు ఆసక్తి చూపుతున్న కొండాపూర్ కు చెందిన ఒక ముఖ్య నేత పార్టీలో ఎవరు చేరకుండా అడ్డుకుంటున్నారు. తప్పుదారి పట్టిస్తున్నారని బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పార్టీ పెద్దలు కొండాపూర్ మండలంలో పార్టీ ఎదుగుదలపై దృష్టి సారించాలని పార్టీని తప్పుదోవ పట్టిస్తున్న నేతలపై చర్యలు చేపట్టాలని పలు గ్రామాల బిజెపి నాయకులు కోరుతున్నారు.

## శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఘనంగా
# ఎస్ఎస్సి విద్యార్థుల వీడ్కోలు సమావేశం




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వాగ్దేవి పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా మంచి మార్కులు సాధించాలన్నారు. జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి పదో తరగతి ఎంతో కీలకమన్నారు. ఉపాధ్యాయులు, తోటి స్నేహితులతో పాఠశాలలో గడిపిన అనుభవాలను విద్యార్థులు ఈ సందర్భంగా నెమరు వేసుకున్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ముగ్గురుని అరెస్టు చేసిన చేర్యాల పోలీసులు



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండల కేంద్రంలో చేర్యాల పట్టణం వ్యవసాయ మార్కెట్ వెనుక భాగమున గంజాయి విక్రయిస్తు తాగుతున్నారని నమ్మదగిన సమాచారము రాగా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేయగా పై ముగ్గురు నిందితులను గంజాయి పడేస్తూ పారిపోయే ప్రయత్నం చేయగా వెంబడించి పట్టుకొని వారిని విచారించగా హైదరాబాద్ దూల్పేట గుర్తుతెలియని వ్యక్తి నుండి కొనుగోలు చేసుకుని వచ్చినామని తెలిపినారు. వారి వద్ద నుండి 198 గ్రాముల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని పై నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు పంపించడం జరిగిందని సీఐ ఒక ప్రకటనలో తెలిపారు.

**నిందితుల వివరాలు**

1 నీలం చందు తండ్రి రఘు, వయస్సు 20 సంవత్సరములు, నివాసం మంగలిగడ్డ చేర్యాల పట్టణం

2 ఏనుగుల బాబు తండ్రి లింగయ్య, వయస్సు 24 సంవత్సరములు, నివాసం బచ్చన్నపేట. జిల్లా జనగామ

3 మహంకాళి రాజేష్ తండ్రి బాలాచారి, వయస్సు 21 సంవత్సరాలు బీడీ కాలనీ బచ్చన్నపేట. జిల్లా జనగామ

ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ

గ్రామాలలో మరియు హెూటళ్లల్లో కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లుగానే కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చేర్యాల ప్రొబిషనరీ ఎస్ఐ మానస రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతినికేతన్ లో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది. పాఠశాల విద్యార్థులు రకరకాలుగా సైన్స్ పరికరాలను ప్రాజెక్టులను తయారుచేసుకొచ్చి పాఠశాల యందు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలిపటెల్ అరవిందశ్రీ మాట్లాడుతూ ఈరోజు సివి రామన్ కి భౌతిక శాస్త్ర విభాగం నందు నోబెల్ బహుమతి వరించిన రోజు కాబట్టి ఈరోజును జాతీయ సైన్స్ దినోత్సవంగ జరుపుకోవడం జరిగిందన్నారు. నేటి బాలలే రేపటి సైంటిస్టులు కాబట్టి ఇలాంటి జాతీయ విధానాలు, జాతీయ భావాలు, జాతికి ఉపయోగపడే కార్యక్రమాలు చేసే మహనీయుల కార్యక్రమాలను పాఠశాలల యందు జరుపుకోవాలి అప్పుడే విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాలు ఏర్పడతయన్నారు. నేడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మన పాఠశాల యందు విద్యార్థులు ఎంతో చక్కటి ప్రదర్శనలు ప్రదర్శించడం వారి స్థాయికి మించి విద్యార్థులు ఇలాంటి ప్రదర్శనలు చేయడం నిజంగా వారిని అభినందించాల్సినటువంటి విషయం కాబట్టి వచ్చే సైన్స్ దినోత్సవానికి మరింత ఉత్సాహంగా ప్రతి విద్యార్థి పాల్గొనేలా ప్రయత్నించాలి అని అన్నారు. విద్యార్థులకు ఒక సైంటిస్ట్ ఏ కాదు అన్ని రంగాల్లో కూడా ఎదగాలి కాబట్టి ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదుగుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కో-ఆపరేటివ్ మేనేజ్మెంట్ ఫ్యాకల్టీ నెంబర్ డాక్టర్ పి కన్నయ్య అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట సొసైటీ పరిధిలోని జమ్మికుంట గ్రామంలో రైతులకు పిఏసిఎస్ ద్వారా అందిస్తున్న సేవలు అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అనేక రకాల బ్యాంకు రుణాలు ఇతర వ్యవసాయ ఆధారిత రుణాలు అందజేయడం జరుగుతుందని పిఎసిఎస్ అభివృద్ధికి సహకరించాలని వివరించారు.. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సిద్ధ సంజీవరెడ్డి. డైరెక్టర్ అంజిరెడ్డి మాజీ ఎంపీటీసీ మాణిక్ రెడ్డి.. మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి సీఈఓ రవీందర్.. గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి హుండీ లెక్కింపు



అమీన్ పూర్ మేజర్ న్యూస్: అమీన్ పూర్ బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ఉండి ఆదాయాన్ని ,చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ అన్నపూర్ణ పర్యవేక్షణలో ఉండి లెక్కింపు చేశారు, మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజుల జాతర ఉత్సవాలు కన్నుల పండుగ నిర్వహించారు , ఆలయానికి వివిధ రూపాల్లో వచ్చిన ఆదాయం మొత్తం 47,99,783 ఆదాయం వచ్చినట్లు ఈవో శశిధర్ గుప్తా తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, ధర్మకర్తలు చంద్రశేఖర్ లక్ష్మీ కాంతారావు మల్లేష్ మహిపాల్ రెడ్డి దీపక్ గౌడ్ మహేష్ కుమార్ ఎల్లయ్య శ్రీనివాస్ అరుణాదేవి నిర్మల తదితరులు పాల్గొన్నారు

# మండుతున్న ఎండలు.. ఎండుతున్న పంటలు..



కొండాపూర్ మేజర్ న్యూస్: వేసవి రాకముందే ఎండలు మండుతున్నాయి. వీటి దాటికి వ్యవసాయ పనులు మందగించాయి. రెండవ పంటగా జొన్న , ఎండ ప్రభావం వల్ల ఒక్కసారిగా భూగర్భ జలాలు తగ్గి పోవడంతో..బోరు నీరు పోయాక రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని గుంతపల్లి లోని రామకృష్ణ లీలా ఎండల కారణంగా గ్రౌండ్ వాటర్ పూర్తిగా ఎండిపోవడంతో తన ఎకరాజన్న పంట ఎండిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఆ రైతుకు ఆర్థికంగా ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. రాజయ్య పర్యటించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాములు రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి

## : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

### ● షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

సంగారెడ్డి మేజ న్యూస్ ప్రతినిధి: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు.సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం సమీపంలోని శివాజీ నగర్ లో ఉన్న షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కిచెన్ షెడ్డును, డైనింగ్ హాల్ను, స్టోర్ రూమ్ లో నిత్యవసర వస్తువులను పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం









అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున చదువుపై విద్యార్థులు దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని పరామర్శించిన ...ఎమ్మెల్యే



పటాన్ చేరు మేజర్ న్యూస్ : నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఇటీవల గుండె శాస్త్ర చికిత్స చేసుకున్న అనంతరం కోలుకుంటున్న మదన్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించిన శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు- ఆ భగవంతుని కృపతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గాలి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## :జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



పరీక్షా కేంద్రాలలో మొబైల్ ఫోన్లు అనుమతి లేదన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల మొబైల్ ఫోన్లో భద్రపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 54 పరీక్ష కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు ఇంటర్మీడియట్ అధికారులు, పోలీస్, రెవెన్యూ అధికారులతో నూ, సంబంధిత జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఇన్విజిలేటర్ లకు కూడా సెల్ఫోన్ అనుమతి లేదన్నారు. చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ అధికారులు ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ వినియోగించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలలో మహిళా విద్యార్థులను తనిఖీ చేయడానికి ప్రత్యేక ఎంట్రీ ఏర్పాటు చేయాలన్నారు. సిసి కెమెరాలు నీడలో పరీక్షలు నిర్వహించాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలకు,విద్యుత్, సానిటేషన్ ఇతర మౌలిక వస్తువులు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు జరిగేలా ఇంటర్మీడియట్ విద్యాధికారులు, ఆయా డివిజన్ ల ఆర్డీవోలు ఇతర జిల్లా స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదుర్కొకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు జరిగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

# డ్రగ్స్ నివారణ కోసం అవగాహన కల్పించాలి

## : జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

✦ డ్రగ్స్ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు ✦ తనిఖీలు ముమ్మరం చేయాలి ✦ స్పీడ్ బ్రేకర్లు వెయ్యాలి
✦ మైనర్ డ్రైవింగ్ లపై కఠినంగా వ్యవహరించాలి ✦ రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చూడాలి
✦ పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

సిద్ధిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్: జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని అరికట్టాలని జిల్లా అదనపు కలెక్టరు అబ్దుల్ హమీద్ అన్నారు.శుక్రవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో నీ కాన్ఫరెన్స్ హాల్లో రోడ్డు భద్రత కమిటీ ,మత్తు పదార్థాల వినియోగ నివారణ కోసం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు ఏక్కడినుండి రవాణా అవుతుందో నిఘా పెట్టాలని పోలిస్ అదికారులకు తెలిపారు. సోషల్ మీడియాలో డ్రగ్స్ అవేర్నెస్ వీడియోలు, పోటోలలతో ప్రచారం చెయ్యాలని సూచించారు. విద్యాసంస్థలలో డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. విద్యాసంస్థల ముందు డ్రాపౌట్ విద్యార్థులు మరియు ఇతరులు కాని డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలిస్ అధికారులకు తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన, పిల్లల ప్రవర్తన లో తెడా వచ్చిన వారి గుర్చి తెలియడానికి టోల్ ప్రి నం.1908, 8712671111, 08457-14446 డయల్ చెయ్యాలని మరియు జిల్లా అసుపత్రి లో డి-అడిక్షన్ సెంటర్ కి పంపించాలని సూచించారు. ఆర్టీసి కండక్టర్ మరియు డ్రైవర్ లకు సైతం డ్రగ్స్ రవాణా జరగకుండా బస్సు లో గుర్తించే చర్యల గూర్చి పోలిస్ అధికారులు శిక్షణ ఇవ్వాలని జిల్లాలో బయటి ప్రాంతాల నుండి మత్తుపదార్థాల తరలింపు జరగకుండా తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ రహదారుల వెంబడి అనధికారిక డివైడర్ కటింగ్స్ లను ముసి వెయ్యాలని అలాగే ఇతర గ్రామాల నుండి రహదారి కలిసే ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు వెయ్యాలని , రోడ్ వెంబడి చెట్ల ఎల్లపుడూ పచ్చగా ఉండేలా చెయ్యాలని హెచ్ కె ఆర్ అధికారులకు తెలిపారు. రహదారుల వెంబడి డ్రంక్ అండ్ డ్రైవింగ్ , మైనర్ డ్రైవింగ్ లపై అధికారులు కఠినంగా వ్యవహరించడం మాత్రమే కాకుండా, కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలని 2విలర్ నడిపే ప్రతీ ఒక్కరూ హెల్మెట్ దరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు



జరగకుండా ఆర్టీసీ, పోలిస్ సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డీఈ వెంకటేశ్వర్, కలక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్, నేషనల్ హైవే, ఇన్స్పెక్టర్ సిసిఎంబి రామకృష్ణ, ట్రాపిక్ సిఐ గజ్వేల్ మురళి, జిజిఎచ్ సూపరిండెంట్ శాంతి, ఆర్టీసీ ఎఎం మహేశ్వరి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగి ఇద్దరూ యువకులు మరణించారు





కొల్చారం మేజర్ న్యూస్: కొల్చారం మండల పొతంశెట్టిపల్లి పరిధిలోని ఏడుపాయల మంజీరా నదిలో హైదరాబాద్ ఇందిరానగర్ కాలనీకి చెందిన మరియు ఆసిఫ్ నగర్ హైదరాబాద్ కు చెందిన నిన్నేకర్ కృష్ణ తండ్రి గోపాల్ మరియు మిల్కీకర్ శ్యాం కుమార్ తండ్రి రాజు మరియు వారి కుటుంబ సభ్యులు మూడు రోజుల క్రితం ఏడుపాయల జాతరకు వచ్చినారు తమ కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి ఏడుపాయల ఆలయ సమీపంలోని పతంశెట్టిపల్లి శివారులోని మంజీర నది రెండవ బ్రిడ్జ్ వద్ద మంజీరా నది నందు ఈతకు వెళ్లిన కృష్ణ 18 సంవత్సరాలు శ్యామ్ కుమార్ 21 సంవత్సరాలు నదిలో ఈత కొట్టుచుండగా దమ్ము సరిగా ఆడకుండా ప్రమాదవశత్తు నీటిలో మునిగిపోయి చనిపోయారు. అక్కడే ఉన్న కృష్ణ అన్న అంబదాస్ నీటిలోకి వెళ్లి కాపాడే ప్రయత్నం చేసిన అప్పటికే మునిగిపోయినారు వెంటనే పక్కనే ఉన్న గజ ఈతగాల్ల తో విషయం తెలుపగా బేస్త కాశీరాం మరియు బెస్త శాలయ్య వెంటనే నీటిలోకి వెళ్లి గాలించి మృతులను ఒడ్డుకు తీసుకొని వచ్చి చూడగా అప్పటికే ఇద్దరు మరణించినారు. అని తెలిపారు విగ్నేశ్వర్ గోపాల్ ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై మొహమ్మద్ గౌస్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు

## ● కంది ఐఐటీలో హెలిపాడ్, సమావేశ స్థలం పరిశీలన

## ● అధికారులు సమన్వయంతో పనిచేసి ఉపరాష్ట్రపతి పర్యటన విజయవంతం చేయాలి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్ , ఆదివారం కంది శివారులోని ఐఐటి హైదరాబాద్ కు రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఐఐటీ డైరెక్టర్ బివిఎస్ మూర్తితో కలిసి కంది ఐఐటీ లోని హెలిపాడ్, సమావేశ స్థలం ను పరిశీలించారు. ఉపరాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉపరాష్ట్రపతి పర్యటనను విజయవంతం చేయాలని





కలెక్టర్ సూచించారు. ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు నిర్దేశించాలన్నారు. ముఖ్యంగా వీఐపీ పార్కింగ్, ఎమర్జెన్సీ ఎగ్జిట్, హెలిపాడ్ వద్ద భద్రతా ఏర్పాట్లు, ఐడీ కార్డుల పంపిణీ తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశ ప్రాంతంలో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచాలని అంబులెన్స్ లో అత్యవసర వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ మాధురి ,అదనపు ఎస్పీ సంజీవ్ రావు ,డీస్పీ సత్తియ్య గౌడ్ ,ఆర్ డి ఓ రవీంధర్ రెడ్డి , డి పి ఓ సాయిబాబా, సంబంధిత అధికారులు , తదితరులు ఉన్నారు .

# త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ను, పోలీస్ సిబ్బందిని అభినందించిన

## : పోలీస్ కమీషనర్.అనురాధ

-పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి - పచ్చదనం పెంచుకోవాలి - నిఘా పటిష్టం చేయాలి - సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలి - అదికారులు,సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలి.
- సమస్యల పరిష్కారానికి ప్రజలకు అందుబాటులో ఉండాలి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా పరిధిలోని పొన్నాల గ్రామ శివారులో






ఉన్న త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, సిసిఎస్ పోలీస్ స్టేషన్ ను, పోలీస్ కన్వెన్షన్ సెంటర్, నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ పెట్రోల్ పంపు ను శుక్రవారం రోజున పోలీస్ కమీషనర్ అనురాధ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేట్ తగ్గించాలని సూచించారు. ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని తెలిపారు. వీపీఓలు వారికి కేటాయించిన గ్రామాలను వారానికి మూడు నాలుగు రోజులు సందర్శించాలని సూచించారు. సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాల, గంజాయి ఇతర మత్తుపదార్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. చుట్టూ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తరచుగా నమోదవుతున్న కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉన్నందున త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మరియు సిబ్బందిని అభినందించారు. చుట్టూ పరిసర ప్రాంతాలలో మరిన్ని చెట్లు పెంచాలని సూచించారు. సిసిఎస్ పోలీస్ స్టేషన్ను సందర్శించి సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న దొంగతనాల కేసులను చేదించే విధంగా కృషి చేయాలని సిసిఎస్ ఎసిపి యాదగిరికి మరియు సిబ్బందికి సూచించారు.పోలీస్ పెట్రోల్ పంపు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఏవైనా చిన్న చిన్న పనులు ఉంటే వెంటనే పూర్తి చెయ్యాలని వెల్ఫేర్ రిజర్వ్



ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్ కు సూచించారు. పోలీస్ కన్వెన్షన్ సెంటర్ పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రత పచ్చదనంగా ఉన్నందుకు వెల్ఫేర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్ మరియు సిబ్బందిని అభినందించారు. పచ్చదనం గురించి మరిన్ని మొక్కలు నాటాలని నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, సిసిఎస్ ఎసిపి యాదగిరి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విష్ణు ప్రసాద్, పూర్ణచందర్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, సిసిఎస్ పోలీస్ స్టేషన్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# అప్పాజీపల్లి పాఠశాలలో

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కొల్చారం మేజర్ న్యూస్ : కొల్చారం మండల పరిధి లో అప్పాజీపల్లి గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో శనివారం నాడు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో డీఈవోగా బి విజయ్ ఎంఈఓ గా టి అర్చన హెచ్ఎం గా సిహెచ్ శివ ఉపాధ్యాయులుగా పల్లవి లహరి స్వాతి రిషి హర్షవర్ధన్ వరప్రసాద్ మరియు ఏడవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడం జరిగింది . పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు తెలపడం జరిగింది వీరందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులను ప్రధానోత్సవం చేయడం జరిగింది. విద్యార్థులందరూ భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.నారాయణ కె.శ్వేతారాణి,భాగ్యమ్మ, మాధవి భవాని,సంపత్ రాజు మరియు చైతన్య మేడంలు పాల్గొనడం జరిగింది.

# అమరులకు ఘన నివాళులు





బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శనివారం ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణోద్యమంలో అమరులైన మాదిగలకు సంస్మరణ సభలు నిర్వహించి.. ఎస్సీ వర్గీకరణ సాధనోద్యమంలో అమరులైన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.దశాబ్దాల పోరాటంతో సాధించిన ఎస్సీ వర్గీకరణ అమరుల త్యాగ ఫలితమేనని అమరుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా తో పాటు,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు,ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

జిన్నారం మేజర్ న్యూస్:ప్రాథమికోన్నతవిద్యలో రాటుదేలితేనే ఉన్నత విద్యాభ్యాసం తేలికవుతుందని బొల్లారం మున్సిపల్ జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ అన్నారు. శనివారం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక విద్యను ముగించుకున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యు కె జి తరగతి విద్యార్థుల నృత్యప్రదర్శన తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,రాణి ప్రపుల్ల, శిల్ప, మాధురి, సుష్మ, స్వప్న, విద్యార్థులు,విద్యార్థుల తల్లి దండ్రులు, జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.





# భూకంపాలను తట్టుకునే నిర్మాణాలను రూపొందించాలి

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో సూచించిన డాక్టర్ దఫేదార్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భూకంప నిరోధకంగా కాకుండా, భూకంపాలను తట్టుకోగలి గేలా,లేదా భూకంప నిరోధకతను కలిగి ఉండేలా ఆర్ సీసీ నిర్మాణాలను రూపొందించాలని షోలాపూర్ లోని ఎన్.కే. ఆర్చిడ్ ఇంజనీరింగ్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ జే.బీ.దఫేదార్ సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యం లో భూకంపాల సమయంలో నిర్మాణాల పనితీరు ,ప్రవర్తన అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. భూకంప శాస్త్రం యొక్క ప్రాథమిక అంశాలు, భూకంప నిరోధక నిర్మాణాల రూపకల్పన, జడత్వ శక్తుల అభివృ ఎద్ధిపై తన ఉపన్యాసంలో డాక్టర్ దఫేదార్ లోతైన అవగాహన కల్పించారు. భూకంప నిరోధక రూపకల్పన సాధారణ సూత్రాలను విశదీకరిస్తూ, భూకంప శక్తుల కింద రాతి,రీఇన్ ఫోర్స్డ కాంక్రీట్(ఆర్ సీసీ ) నిర్మాణాల ప్రవర్తను వివరించారు. భూకంప నష్టాన్ని తగ్గించడంలో నిర్మాణాత్మక డక్టిలిటీ యొక్క కీలక పాత్రను నొక్కి చెబుతూ, తీవ్రమైన భూకంపం సంభవించినప్పుడు, ప్రజలు సురక్షితం గా ఖాళీ చేసే అవకాశం ఉందని నిర్ధారించుకోవడం మా ప్రాథమిక లక్ష్యం. దీనిని డక్టైల్ డిజైన్ ద్వారా సాధించవచ్చు. ఇది వైఫల్యానికి ముందు వైకల్యాన్ని తట్టుకునే నిర్మాణం సామర్థ్యాన్ని పెంచుతుందని డాక్టర్ దఫేదార్ స్పష్టీకరించారు. ప్రతి మూలకం ఆన్-సైట్లో తయారు చేస్తారన్నారు కాబట్టి, నిర్మాణాత్మక సమగ్రతను నిర్ధారించడంలో సైట్ ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తారంటూ, ఖచ్చితమైన నిర్మాణ పద్ధతు ల ప్రాముఖ్యతను ఆయన మరింత నొక్కి చెప్పారు. భూకంప తీవ్రత గురించి చర్చిస్తూ, మానవులు, జంతువులు ప్రకంపనల అవగాహన,నిర్మాణాత్మక ప్రతిస్పందన ,నష్టం పరిధి, పర్యావరణ మార్పులు అన్నీ ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి తీవ్రతలో వైవిధ్యాలకు దోహదం చేస్తాయని డాక్టర్ దఫేదార్ వివరించారు. మోడిఫైడ్ మెర్కల్లి ఇంటెన్సిటీ స్కేల్ ఆధారంగా భూకంపాలను వర్గీకరిస్తూ,వాటిని స్వల్ప, మధ్యతరహా, తీవ్ర భూకంపాలుగా ఆయన విశదీకరించారు. డక్టిలిటీని పెంచడానికి అండర్-రీఇన్ఫోర్స్డ విభాగాలు, షీర్ వైఫల్యాన్ని నివారించడానికి, భ్రమణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి దగ్గరగా ఉన్న స్టిరప్ లు, ఉక్కు బలాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి సరైన రీ-ఇన్ ఫోర్స్ మెంట్ యాంకరేజ్ వంటి ముఖ్యమైన సూత్రాలను డాక్టర్ దఫేదార్ నొక్కి చెప్పారు. భూకంప నిరోధకతకు నిర్మాణ సమగ్రత, డక్టిలిటీ కీలకమని ఆయన పునరుద్ఘాటిస్తూ తన ఉపన్యాసాన్ని ముగించారు. ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ చేపూరి అఖిలేష్ ప్రారంభించగా, కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ అరిజిత్ సాహా వందన సమర్పణతో ముగిసింది.

# సృజనాత్మకతను వెలికితీయడానికే వైజ్ఞానిక ప్రదర్శనలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, చిన్నారులు దాగి ఉన్న సృాఎజనాత్మకతను వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు( సైన్స్ ఫెయిర్ ) ఎంతో ఉపయోగపడతాయని జగద్గిరిగుట్ట సిఐ నర్సింహా అన్నారు. శనివారం కూకట్ పల్లి శుభోదయ కాలనీలోని ఎస్.ఆర్.డి.జి పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుండే సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తే మరిన్ని సైన్సు ఆవిష్కరణ జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. చిన్నారుల్లో దాగిఉన్న చిన్న చిన్న ఆలోచనలను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణ చేయడానికి విద్యార్థుల మేధస్సును ప్రోత్సహించినట్లు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ‘ సనాతన ధర్మము’ తెలుగు హిందీ గ్రంథాలు ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్ర భారతి, మేజర్న్యూస్ ః యువకళావాహిని ఆధ్వర్యంలో రాచకొండ మల్లికార్జునరావు రచించిన ‘సనాతన ధర్మము’ ఆధ్యాత్మిక గ్రంథావిష్కరణ సభ డా.కేవీ క్యాంపు కార్యాలయంలో ఆత్మీయంగా జరిగింది.డా.కేవీ రమణాచారి(రిటైర్డ్ ఐఏఎస్)ముఖ్యఅతిథిగా హాజరై తెలుగు, ఇంగ్లీషు గ్రంథాలను ఆవిష్కరించారు.సభాధ్యక్షులుగా యువకళావాహిని సంస్థ అధ్యక్షులు లంకా లక్ష్మీనారాయణ వ్యవహరించారు.ప్రముఖ సాహితీవేత్త డా.ఓలేటి పార్వతీశం , శ్రీధర ప్రభావతి(రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు), డా.పి.రాజేంద్రకుమార్ (సినీరచయిత), కళారంగ భీష్ముడు జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుదిబండి వెంకటరెడ్డి , రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాచకొండ శేషాద్రి -అతిథులుగా హాజరై ప్రసంగించారు.సుప్రియా చక్రవర్తి శిష్యబృందం సంగీత కార్యక్రమం నిర్వహించారు.సనాతన ధర్మంలోని విషయాలు నేటి యువతరానికి , పాఠశాల బాలలకు అందేలా చూడాలని డా.కేవీ రమణాచారి రచయితకు సూచించారు. కుటుంబసభ్యులతో కలసి గ్రంథావిష్కరణ నిర్వహించిన రచయిత రాచకొండను అభినందించారు. ఆచరణలో సనాతన ధర్మాన్ని అందరూ ఆచరించాలని తెల్పారు.తెలుగు, ఇంగ్లీషులతో పాటు త్వరలో హిందీ లో కూడా ఈపుస్తకాన్నిత తీసుకురావాలనే రచయిత సంకల్పాన్ని కేవీ కొనియాడారు. శతమానం భవతి అని రచయితను కేవీ ఆశీర్వదించారు. డా.ఓలేటి మాట్లాడుతూ సనాతన ధర్మమంటే అది శాశ్వితమైన ధర్మమని పేర్కొన్నారు. సుప్రియ,పావని, లక్ష్మన్రవిశాస్త్రి, నాగలక్ష్మి తదితరులు హాజరయ్యారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో జాతీయ సైన్సు దినోత్సవం

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని అన్ని సైన్స్ శాఖలు సమన్వయంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు హాజరై మాట్లాడుతూ ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తులలో సర్ సివి రామన్ అగ్రగన్యుడు అని కొనియాడారు. యువత అందరూ సైన్స్ ప్రాముఖ్యతను తెలుసుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, వివిధ సైన్స్ విభాగాల అధ్యక్షులు డాక్టర్ అవేష్ మోహివుద్దీన్, డాక్టర్ యాదగిరి, డాక్టర్ బాల నరసింహ, అధ్యాపకులు డాక్టర్ శేఖర్, మధు, నక్క నరసింహ, డాక్టర్ బకరం నరసింహా, డాక్టర్ దుర్గా ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# కవితా సంకలనాన్ని ఆవిష్కరించిన సుద్దాల అశోక్ తేజ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సీనియర్ జర్నలిస్టు, యువ కవి విష్ణు ప్రసాద్ రచించిన, తెగ మురిసే మేక కవితా సంకలనం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగింది. ప్రముఖ రచయిత సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ జరిగింది. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే విరాహత్ ఆలీ, తెలంగాణ ప్రజా సాంస్కృఎతిక కేంద్రం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, ఎ సి పి శ్రీధర్ రెడ్డి ,కవులు కందుకూరి రమేష్, నరేష్ సూఫీ, పలువురు సామజిక కార్యకర్తలు, కవులు, జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.జర్నలిస్టు గా తన అనుభవాలను కవి గా మారి విష్ణు ప్రసాద్ నేటి సమకాలిక, సామజిక పరిస్థితులకు అద్దం పట్టేలా ఉన్నాయని కొనియాడారు.విష్ణుప్రసాద్ సామాన్యుల గొంతుకగా ఉంటూ ఎన్నో రకాలైన అంశాలను తన కవిత సంకలనం లో రాశాడని వక్తలు ప్రశంసించారు. భవిషత్తులో విష్ణు ప్రసాద్ సమాజానికి మార్గనిర్దేశం చేసేలా మరిన్ని రచనలు చేయాలని వారు ఆకాంక్షించారు.

## కాకతీయ పాఠశాలలో ఘనంగా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన

### ఆకట్టుకున్న విద్యార్థుల నమూనాలు






వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ సెంట్రల్ బ్యాంక్ కాలనీలోని కాకతీయ పాఠశాలలో శనివారం విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా జరిగింది. పాఠశాల విధ్యార్థులు 120 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రదర్శనలో కాకతీయ స్పేస్ సెంటర్, దిప్రాక్షన్ ఆఫ్ లైట్, కన్వెక్షన్ ఆఫ్ హీట్, ఆస్ట్రాయిడ్ ప్రయోగము, ఎ.1 టెక్నాలజీ అండ్ ప్రీ ప్రైమరీ హైపర్ మాల్ లు చాలా ఆకర్షణీయంగా నిలిచాయి. కార్యక్రమంలో కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్ వైస్ చైర్మన్ ఎన్. వెంకట్‌రెడ్డి, జోనల్ ప్రిన్సిపాల్ రమేష్ చంద్ర, డైరెక్టర్స్ బి.వి.డి రవిప్రసాద్, జి. రాధామేడమ్, ప్రిన్సిపాల్ పరిమళ, పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొని ప్రాజెక్టులు ప్రదర్శించిన విధ్యార్థులను అభినందించారు. విధ్యార్థులు పాఠ్య పుస్తకాల అంశాలనే కాకుండా, మేధాశక్తులకి పదును పెట్టి వ్యూహాత్మకంగా ఆలోచించి అత్యధ్భుతంగా ప్రదర్శించినందుకు ప్రతి విభాగానికి అభినందనలు తెలియజేసి నేటి పిల్లలే రేపటి దేశాధి నేతలు కావాలని కొనియాడారు.

# రాందేవ్ రావులో డెర్మటాలజీ ఈఎన్‌టీ క్యాంప్

## ఆదివారం ఉదయం 9 నుంచి 2 గంట వరకు

## రాందేవ్ రావు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు

కూకట్ పల్లి మేజర్ న్యూస్: కూకట్ పల్లి రాందేవ్ రావు అస్పత్రి లో ఉచిత డెర్మాటలజీ ఈ ఎన్ టీ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు ఓ ప్రకటన లో తెలిపారు. వచ్చే నెల 2 వ తేదీ ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు క్యాంప్ జరుగుతుందన్నారు. ఈ క్యాంప్ లో చెవి నొప్పి, వినికిడి నష్టం, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు మూసుకుపోవడం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేదు శ్వాస, అలర్జీలకు వైద్య పరీక్షలు చేశారనన్నారు. ఈఎన్ టి సర్జన్స్ డాక్టర్. ఏస్ . శ్వేత డాక్టర్ డి లావణ్య లు ఏ వైద్య శిభిరాన్ని పర్యవేక్షణ చేస్తారన్నారు. డాక్టర్ల సలహామేరకు అవసరమైన వారి కు సి టి స్కాన్ రూ. 1000, ఎం ఆర్ ఐ 2000 లకే చేస్తామన్నారు. అదేవిధంగా మొటిమలు, బొల్లి మచ్చలు, మంగు మచ్చలు, గజ్జి, తామర, ఇతర మచ్చలు, దురదలు, దద్దుర్లు, అలర్జీలు, జుట్టు రాలడం, బట్ట తల, చుండ్రు, పెను కొరకడం, గోరు చుట్లు ఇన్ఫెక్షన్ లకు కు కూడా పరీక్ష లు చేయనున్నామన్నారు. వీటిని డాక్టర్ సి. స్వాతి డాక్టర్. కె. శ్రీహర్ష లు పర్య వేక్షిస్థారన్నారు. డాక్టర్ల సలహామేరకు సిబిపి, ఏఈసి, ఐజిఈ, ఎనిమియా ప్రొఫైల్, పి టీ ఏ, ఐ ఎం పి, ఓఏఈ పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. వినికి డి పరికరాలు మీద ప్రత్యేక డిఎం క్యాంప్ ఉంటుందని డాక్టర్ యోబు తెలి యజే శారు. ఈ ఉచిత క్యాంప్ డాక్టర్ కమలాకర్ డైరెక్టర్ .విక్రందేవ్ రావు, మీరా, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు.

# మాదిగ అమరుల కుటుంబాలను పరామర్శించేందుకు రాష్ట్ర వ్యాప్త యాత్ర

## అమరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ వంగపల్లి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఎస్సీ వర్గీకరణ పోరాటంలో తమ నిండు ప్రాణాలను సైతం త్యాగం చేసిన మాదిగ అమరవీరుల వల్లే ఎస్సీ వర్గీకరణ సాధ్యమయిందని,వారి కుటుంబాలను పరామర్శించడానికి త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేపట్టనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ పిలువునిచ్చారు . శనివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకొని అబిడ్స్ లోని పొన్నాల సురేందర్ మాదిగ,దామోదర్ మాదిగ,మహేష్ మాదిగ విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వంగపల్లి మాట్లాడుతూ...30 యేండ్ల దండోరా ఉద్యమం విజయం సాధించిందంటే దానికి కారణం అమరుల విలువైన ప్రాణత్యాగాలేనని గుర్తు చేశారు. ఎందరో జైలు పాలు కావడం,పోలీసు లాటి దెబ్బలు సైతం ఎదుర్కొన్నారని అన్నారు. ఎమ్మార్పీఎస్ పోరాట పిలువులో భాగంగా గాంధీ భవన్ ముట్టడిలో అమరుడైన పొన్నాల సురేందర్ మాదిగ 2009 మార్చ్ 01 తారీకు రోజునే మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరువుతున్నామని అన్నారు.ప్రపంచ చరిత్రలో ఏ ఉద్యమ విజయమైన అమరుల త్యాగలకే దక్కుతుందని అన్నారు. అమరుల త్యాగాల వల్లే ఉద్యమ ఆకాంక్ష నెరవేరుతుంది అని అన్నారు.నాటి తెలంగాణ ఉద్యమం ఎంత న్యాయమైందో, వర్గీకరణ ఉద్యమం అంతే న్యాయమైనదని చెప్పారు. అందుకే దండోరా ఉద్యమం లో అమరులైన కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం వారి ఇంట్లో ఒకరికి ఒక ప్రభుత్వ ఉద్యోగం,ఇందిరమ్మ ఇళ్లు, రూ.50 లక్షల ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దండోరా ఉద్యమం లో ప్రాణాలు కోల్పోయిన అమరుల కుటుంబాలను,జైలు పాలు అయినోళ్లను,కేసులు ఎదుర్కొంటున్న వారిని త్వరలో పరామర్శిస్తానని వంగపల్లి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు పొట్టపెంజర రమేష్, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకట్,ఓయు అధ్యక్షులు ఎల్ నాగరాజ్,హైదరాబాద్ అధ్యక్షులు కానుగంటి సురేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామరావు,నాయకులు శాంతి కిరణ్, రాహుల్,సాయిలు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్ సీసీ పైప్ లైన్ నిర్మాణంతో సమస్యలకు చెక్: కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆర్ సీసీ పైప్ లైన్ నిర్మాణంతో ఇక మౌలాలి డివిజన్ పరిధిలోని షఫీనగర్, సాధుల్లా నగర్ బస్తీలలో వరద, డ్రైనేజీ నీటి ముంపు సమస్యలకు శాశ్వతంగా చెక్ పడినట్లేనని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. శనివారం ఆమె, షఫీనగర్ లో రూ 34 లక్షల జిహెచ్ఎంసి నిధులతో నూతనంగా చేపట్టబోయే ఆర్ సీసీ పైప్ లైన్ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...గత దశాబ్దాల కాలంగా షఫీనగర్, సాధుల్లా నగర్ బస్తీలలో వరద, డ్రైనేజీ నీటి సమస్యలతో స్థానికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో వీరి బాధలు వర్ణనాతీతమన్నారు.చిన్నపాటి వర్షం జల్లుకే మౌలాలి ఎగువ ప్రాంతాలనుండి ,అలాగే మౌలాలి గుట్టపై నుంచి వచ్చే వరద నీళ్లు షఫీనగర్, సాధుల్లా నగర్ బస్తీలలోని ఇండ్లలోకి చేరతాయన్నారు. దీంతో స్థానికు లు తీవ్ర అవస్థలు పడేవారని చెప్పారు. తాను వీరి సమస్యలను గుర్తించి ఆర్ సీసీ పైప్ లైన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్ట డంతో వారంతా సంతోషం వ్యక్తం చేస్తున్నా రని తెలిపారు. ఈ పనులు పూర్తయితే వారి కష్టాలకి



తెరపడినట్టేనని కార్పొరేటర్ అన్నా రు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమ స్యలను పరిష్కరిస్తున్న కార్పొరేటర్ కు స్థాని కులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలి మయజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకుడు ఎంఏ ఖుద్దూస్, సాధిక్, జయరాజ్, లక్ష్మి, సల్మా, మెహారాజ్, గౌస్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్సిగుట్ట ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ




సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికర్జున్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్, వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విచ్చేసి మాదిగ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ మాదిగ అమరవీరుల త్యాగాలను మాదిగ జాతి మరువదు, అన్నారు. గౌరవ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పునిచ్చిన సందర్భంగా 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఆ విజయాన్ని అంకితం ఇస్తున్నామని సుప్రీంకోర్టు సాక్షిగా తెలిపాము అన్నారు. మాదిగ అమరవీరుల ఆశయాలు సాధించడం అంటే వర్గీకరణ విజయాన్ని మాదిగ జాతికి భవిష్యత్ తరాలకు అందించడమే, నిజమైన నివాళులని ఆ విజయం ఎమ్మార్పీఎస్ సాధించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఎబిసిడి లుగా అమలు చేయాలని సంపూర్ణంగా శాస్త్రీయంగా ఎస్సీల్లో 59 కులాలకు సమాన న్యాయంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొర్ర బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్, జాతీయ అధికార ప్రతినిధి, టివి నరసింహ రావు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మునిరతి అరుణ్ మాదిగ, కొప్పుల సాయికుమార్ మాదిగ, నలిమల విజయరావు మాదిగ, ఎడవల్లి యాదయ్య మాదిగ, కొండ్రుపల్లి శివ మాదిగ, వానం నర్సింగ్ రావు మాదిగ, నడిమిటి నరసింహస్వామి మాదిగ, ఎడ్ల రుద్ర మాదిగ, సూరారం సుజాత మాదిగ, దేవేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఎన్నికల బరిలో ఆర్.పి.ఐ పార్టీ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల బరిలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అతవాలె) పార్టీ నిలుస్తుందని పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ పేర్కొన్నారు. శనివారం బషీర్బాగ్ , ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన ముఖ్యనేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా పద్మకు నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు ప్రకటించారు. ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైనట్లు చెప్పారు.




రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు తామే సరైన ప్రత్యర్థులమని పేర్కొన్నారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా తమ పార్టీ పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ ,ఉపాధ్యక్షులు పీటర్ రఘు ముద్రి, కార్యదర్శి గోరఖ్ నాథ్ సింగ్, మహిళా విభాగం ఇంచార్జ్ రోజా రాణి, హైదరాబాద్ ఇంచార్జ్ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం

### చైతన్య మహిళా సంఘం నేతల వెల్లడి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహిళల పోరాట స్ఫూర్తిని చాటేలా మార్చి 8న వికారాబాద్ లో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం ఘనంగా నిర్వహిస్తున్నట్లు చైతన్య మహిళా సంఘం నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం హైదర్గూడా, ఎన్ఎస్ఎస్ భవనంలో మీడియాతో వారు మాట్లాడారు. మహిళల, బాలికల హక్కులు సమానత్వం, సాధికారత కొరకు పోరాడాలని పిలువునిచ్చారు. వికారాబాద్ క్లబ్ నుండి బీజేఆర్ చౌరస్తా వరకు ఉదయం 10 గంటల ప్రాంతంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే సభకు చెందిన వాల్ పోస్టర్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ బి జ్యోతి, సిటీ కన్వీనర్ సత్య ,వికారాబాద్ జిల్లా కార్యదర్శి అలివేలు, హైదరాబాద్ కోకోన్వీనర్ శ్రీదేవి, సభ్యులు విజయ, సావిత్రి ,భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## 'టెడ్ ఎక్స్ అనురాగ్ యూ-2025'ను నిర్వహించిన అనురాగ్ యూనివర్సిటీ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అనురాగ్ యూనివర్సిటీ టెడ్ ఎక్స్ అనురాగ్ యూ-2025కి ఆతిథ్యమిచ్చింది. విభిన్న రంగాలకు చెందిన ఆలోచనాపరులు, ఆవిష్కర్తలు, నిపుణులను ఒకచోట చేర్చింది. 'నెక్స్ట ఈజ్ నౌ' అనే థీమ్ చుట్టూ కేంద్రీకృతమై, వక్తలు సైయంట్ వ్యవస్థాపకుడు డా.బివిఆర్.మోహన్ రెడ్డి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అక్కినేని అమల, మాజీ ఐఏఎస్ డా.జయప్రకాష్ నారాయణ్ సాంఘిక సంస్కరణ, సాంకేతికత, వ్యవస్థాపకత, కళలకు సంబంధించిన అంశాల గురించి ప్రేక్షకులతో మాట్లాడారు. విద్యను విప్లవాత్మకంగా మార్చడం, నాయకత్వాన్ని పునర్నిర్మించడం నుండి సృజనాత్మకత, సుస్థిరత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను పెంచడం వరకు చర్చలు నిర్వహించారు. కార్యక్రమంలో డెలాయిట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ మోమిడి, ఆంసాట్ టెక్నాలజీస్ సీఈఓ రిద్ధిష్ సోనీ, వీడియో సృష్టికర్త అగ్నివ్ వినోద్, శాండిల్య పిసాపాటి, కార్తీ సుబ్బరామన్, నిష్ఠ యోగేష్ పాల్గొన్నారు.

# లోక కళ్యాణం కోసం



కాకినాడ జిల్లా పిఠాపురం లోని వేణు గోపాల స్వామి గుడి వీధి లో సావిత్రూ కారక్ చయన్ మహా యాగం జరిగింది. ఈ యాగం మైథిలి చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ మీనాక్షి గిరి ధారి, అనంత పూజారి, ఆమెయ నిర్వహణ లో జరిగింది. దీనికి బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి ముఖ్య అతిథిగా విచ్చేశారు. లోక కళ్యాణం గురించి ఈ యాగం నిర్వహించినట్లు మీనాక్షి తెలిపారు. మొదటి రోజు గణపతి హోమం , నవ గ్రహ పూజ , మహా న్యాస రుద్రాభిషేకం, మంగళారతి జరిగినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు:

**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



ఏంఎన్ఆర్ఈజీఎస్ లో చేపట్టిన సిసి రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల్లో మరుగుదొడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనాలు తదితర నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏంఎన్ఆర్ఈజీఎస్ లో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు తదితర నిర్మాణ పనుల ప్రగతి పై మండలాల వారీగా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ గరిమా అగ్రవాల్ తో కలిసి డిఆర్డిఓ మరియు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో మౌలిక వసతుల పెంపుదలకు చేపట్టిన సిసి రోడ్లు, మరుగుదొడ్లు గ్రామపంచాయతీ పవనాలు అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పూర్తయిన నిర్మాణాల ఎంబి రికార్డ్ చేయాలని అన్నారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభించని వాటిని వెంటనే ప్రారంభించి వారం రోజుల్లోగా నిర్మాణ ప్రగతిని చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పంచాయతీరాజ్ ఈఈ లు శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవి, డిఇలు, అన్ని మండలాల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ అమరుల త్యాగాలు వృధా కాలేదు,మాదిగ జాతి మీకు రుణపడి ఉంటుంది

## : ఎంఆర్పీఎస్,ఎంఎస్పీ నాయకులు శ్రీనివాస్,పరశురామ్



సిద్దిపేట:మేజర్ న్యూస్: మూడు దశాబ్దాలుగా జరిగిన మహత్తరమైన ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలొదిలిన అమరుల త్యాగాలు వృధాగా పోవని ఎమ్ ఎస్ పి జిల్లా అధ్యక్షులు పెర్క పరశురామ్, సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ లు అన్నారు.రాబోయే రోజుల్లో రాజ్యాధికారం దిశగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు.శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చమాన్ లో ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి,ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వర్గీకరణ అమర వీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా జరిగిన పోరాటంలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించి గాంధీభవన్ తగలబెట్టిన ఘటనలో మంటల్లో కాలిపోయిన అమరులతో పాటు వివిధ సందర్భాలలో ప్రాణాలొదిలిన అమ-రుల సాక్షిగా వారు కలలుగన్న జాతి లక్ష్యమైన ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధించుకున్నామన్నారు. కొన్ని వేల సంవత్సరాల తరాల భవిష్యత్తు కోసం పాటుపడ్డ వారి అమరత్వానికి యావత్ మాదిగ జాతి ఉన్నంతకాలం రుణపడి ఉంటుందన్నారు.అమరుల ఆశయాలను ముందుకు తీసుకుపోతూ ఆత్మగౌరవం, హక్కులు సాధించుకున్నామని, భవిష్యత్తులో యావత్ మాదిగ జాతి మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.జాతి కోసం వీరమరణం పొందిన అమరవీరులకు కన్నీటి నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి చుంచు రమేష్ మాదిగ,ఎం.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల లక్ష్మణ్, ఎమ్.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు సామ్రాట్ ప్రకాష్,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కపల్లి రాజు, ఎమ్ ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి శ్రీహరి,ఎం ఎస్ పి కార్యదర్శి కొలిమి మల్లేశం, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బింగి పవన్ కళ్యాణ్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బయ్యారం ఇస్తారి,బాబు,బాకూరి అశోక్, దాకాని యాదగిరి,ఎమ్మార్పీఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు జువ్వన్న ప్రసాద్,గుడి కందుల నరేష్,బయ్యారం యాదగిరి,బోయగూడా అశోక్, బండారి శ్రీను,మల్లేశం,రవి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# కృత్య మేళాలో ఆకునూర్ ఎంపీపీఎస్ కు మొదటి బహుమతి

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : చేర్యాల మండల కేంద్రంలో బోధనోపకరణాల మేళాను అట్టహాసంగా శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా చేర్యాల పెద్దమ్మగడ్డ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన టీఎల్ఎం మేళాలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలల టీఎల్ఎం మేళాను సిద్దిపేట డీఈఓ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. 32 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సైన్స్, గణిత, ఇంగ్లిష్, ఎన్విరాన్మెంట్ సైన్స్ పై రూపొందించిన పలు అంశాలకు చెందిన ప్రయోగాలను, పాఠ్యాంశాల అంశాలను ప్రదర్శించారు. గణితంలో ఆకునూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎంపీపీఎస్ స్టాఫ్ మొదటి బహుమతి సాధించగా వారికి సిద్దిపేట డీఈఓ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రంతో పాటు జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో చేర్యాల ఎంఈఓ రచ్చ కిష్టయ్య, ఆకునూరు కాంప్లెక్స్ హెచ్ఎం ఎం. అయిలయ్య, ఆకునూరు ఎంపీపీఎస్ హెచ్ఎం మెడిచేల్మి అయోధ్య, ఉ




పాధ్యాయులు నాగిల్ల శ్యామ్ సుందర్ రెడ్డి, రాధాబాయ్, ప్రేమ్ కుమార్, సమ్మయ్య, నరేష్, రాజయ్య, సరోజినిదేవి, భవాని, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరులకు నివాళులు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన సదాశివపేటలో ఎమ్ఆర్పిఎస్ మండల అధ్యక్షులు కోలకుంద మోహన్ ఆధ్వర్యంలో శనివారం నాడు ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరులకు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పెద్ద గీత మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు, బుచ్చంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు కాశీపురం ఆంజనేయులు పాల్గొని వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ పోరులో భాగంగా అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్ఐఎమ్ టౌన్ ప్రెసిడెంట్ గౌస్, జున్ను బాయ్, వసీం, జనార్ధన్ మాదిగ, రమేష్ మాదిగ, ప్రసాద్ మాదిగ, నరసింహులు మాదిగ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# రూరల్ కాంగ్రెస్ లో రగడ

సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: సిద్దిపేట రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీలో రగడ రాజుకుంది. ఏళ్లుగా జెండా మోసిన కార్యకర్తలకు, నాయకులకు, నియోజకవర్గ స్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు గుర్తింపుని ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదేళ్లుగా తాము ప్రతిపక్షంలో ఉన్న పార్టీ అధికారంలో లేకపోయినా, పార్టీ కోసం పని చేస్తూ కాంగ్రెస్ జెండానే అన్ని అని భావిస్తూ, పార్టీ కోసం కొట్లాడిన తమను కాదని, కొత్తగా ఇతర పార్టీల నుండి వచ్చిన వారికే అన్ని బాధ్యతలు అప్పగిస్తున్నారని, అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచిన తమకు ఎలాంటి పదవులు ఇవ్వడం లేదని, కనీసం తమను నాయకులు గా, కార్యకర్తల లాగా చూడడం లేదని సోషల్ మీడియా సాక్షిగా తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. రూరల్ మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ అధికారంలోకి రాకముందు నుండి పాత కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పార్టీ తరఫున అన్ని రకాల కార్యక్రమాలలో పాల్గొని, పార్టీ జెండాను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ వస్తున్నారు. కాగా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇటీవల కాలంలో మండలానికి చెందిన మాజీ సర్పంచ్ తో పాటు, పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ లో చేరడంతో అన్ని బాధ్యతలను, పదవులను వారికి అప్పజెప్పడంతో పాటు ప్రభుత్వానికి చెందిన పనుల్లోనూ, కాంట్రాక్టుల్లోనూ వారి పెత్తనమే కనబడుతుందని, పాత కార్యకర్తలను పట్టించుకోవడంలేదని ఆవేదన చెందుతున్నారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో భగ్గుమన్న విభేదాలు..**

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడిన అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ఎలక్షన్ రోజు చేయాల్సిన ఖర్చు కోసం గ్రామానికి కొంత చొప్పున అమౌంటు పంపడంతో అమౌంట్ సైతం కొత్తగా వచ్చిన లీడర్లే తమ జేబులో వేసుకొని తమకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆ పార్టీ వాట్సాప్ గ్రూపులలోని బహిరంగంగా చర్చకు దిగారు. ఒక రూపాయి కూడా తమకు ఇవ్వకపోతే గ్రామాల నుండి ఓటర్లను మండల కేంద్రానికి తీసుకువెళ్లి ఓటు ఎలా వేయిస్తామని వారు ఆవేదన వెళ్లగక్కారు.

# మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన హరీష్ రావు ,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



కొల్చారం మేజర్ న్యూస్: నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి నీ కలిసిన మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే వాకిటి సుత లక్ష్మారెడ్డి గుండె శస్త్ర చికిత్స అనంతరం, కోలుకుంటున్న నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి ని హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి పరామర్శించిన మాజీమంత్రి హరీష్ రావు , నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.
ఈ సందర్భంగా మదన్ రెడ్డి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# జాతర ఉత్సవాలకు ఆహ్వానం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ లో ఈ నెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న కట్ట మైసమ్మ జాతర ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్ నీ శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఆయన నివాసంలో కలిసి ఆహ్వానం పలికారు.ఈ మేరకు ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్, లక్ష్మణ్, దేవయ్య, సత్యనారాయణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.